ప్రచురణ తేదీ : 04-25-2020 రచయిత పేజీని సమర్పించినవారు:

# శంకర వెంకట నారాయణరావు

## మాటంటె మాటె

మాటంటే మాటే

మాటంటే సూదంటురాయి

ఆకర్షిస్తుంది వికర్షిస్తుంది

మాటంటే బాణం

దూసుకెళ్తుంది దూసుకొస్తుంది

మాటంటే తాయిలం

ఊరిస్తుంది ఊగిస్తుంది

మాటంటే సంజీవిని

ఊరడిస్తుంది ఊపిరిపోస్తుంది

మాటంటే పరుసవేది

మనిషిని బంగారం చేస్తుంది

- శంకర వెంకట నారాయణరావు

https://telugu.pratilipi.com/read/%E0%B0%AE%E0%B0%BE%E0%B0%9F%E0%B0%82%E0%B0%9F%E0%B1%87-%E0%B0%AE%E0%B0%BE%E0%B0%9F%E0%B1%87-%E0%B0%AE%E0%B0%BE%E0%B0%9F%E0%B0%82%E0%B0%9F%E0%B1%87-%E0%B0%AE%E0%B0%BE%E0%B0%9F%E0%B1%87-bdua9f19ien3-c1h2259115vd18z